# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

సోమవారం 19-1-2026 పేజీలు : 9




### కోట్లాది రూపాయల ప్రభుత్వ సొమ్మును

# కొల్లగొట్టిన కాంగ్రెస్ నాయకులు

### నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి

నర్సంపేట జనవరి 18 (ప్రజా జ్యోతి)ః

నర్సంపేట ఇందిరమ్మ ఇండ్ల పేరు మీద కోట్లాది రూపాయల మట్టి దందా చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వ అధికారులు.నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,పోలీస్,రెవిన్యూ,మున్సిపాలిటీ,ఇరిగేషన్,మైనింగ్,ఐటిడిఏ అధికారులు కలిసి చేసిన మట్టి దందా,యొక్క అన్ని ఆధారాలను శాటిలైట్ ద్వారా బి ఆర్ ఎస్ పార్టీ సేకరించింది.దీనిపైనా బిఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ ద్వారా హైకోర్టులో పిల్ దాఖలు చేస్తుంది.కోట్లాది రూపాయల ప్రభుత్వ సొమ్ము కొల్లగొట్టినా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారుల పైన విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలి నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అండదండలతోనే మైనింగ్ దందా.నర్సంపేట నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అండతో, పోలీస్ అధికారులు, మైనింగ్ అధికారుల సహకారంతో మైనింగ్ మోరం దండ యదేచ్ఛగా కొనసాగుతున్నది.

7 లో..




- మేడారంలో సమావేశం.. కీలక నిర్ణయాలు
- 2027 గోదావరి పుష్కరాలకు ఏర్పాట్లు

# మునిసిపల్ ఎన్నికలకు ఓకే

ములుగు, జనవరి 18

రాష్ట్రంలో మునిసిపల్ ఎన్నికల నిర్వహణకు మంత్రివర్గం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఫిబ్రవరిలో ఈ ఎన్నికలు జరపాలని నిర్ణయించింది. ఆదివారం ములుగు జిల్లా మేడారంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గం సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. క్యాబినెట్ నిర్ణయాలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాకు వివరించారు. సహచర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ధనసరి సీతక్కతో కలసి ఆయన మీడియాతో మాట్లాడారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా 27వ మంత్రిమండలి సమావేశం సమ్మక్క సారలమ్మలు కొలువై ఉన్న మేడారంలో నిర్వహించామన్నారు. రాష్ట్రంలోని 116 మునిసిపాలిటీలు, ఏడు మునిసిపల్ కార్పొరేషన్లు, 2,996 వార్డు సభ్యుల పదవీకాలం పూర్తయినందున.. వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించేందుకు మంత్రిమండలి ఆమోదం తెలిపిందన్నారు. డెడికేషన్ కమిషన్ ఇప్పటికే నివేదిక ఇచ్చిందని, దాని ఆధారంగా రెండు రోజుల క్రితం రిజర్వేషన్లు ఖరారు చేశామని పేర్కొన్నారు. ఫిబ్రవరి 15న శివరాత్రి, ఆ మరుసటి రోజు రంజాన్ పండుగ, తదనంతరం విద్యార్థులకు పరీక్షలు ప్రారంభం కానున్నందున.. వీలైనంత తొందరగా ఎన్నికలు జరపాలని నిర్ణయించినట్లు తెలిపారు. 2027 జూలై 27 నుంచి ఆగస్టు 3 వరకు గోదావరి పుష్కరాలు జరగనున్న నేపథ్యంలో.. వాటి ఏర్పాట్లకు సంబంధించి ఇప్పటినుంచే ప్రణాళికను అమలు చేయాలని నిర్ణయించామన్నారు.



నర్సంపేట జనవరి 18 (ప్రజా జ్యోతి ):

నర్సంపేట గత రిజర్వేషన్లు పాలన నర్సంపేట మున్సిపాలిటీ గత ఎన్నికల (2020) సమయంలో బీసీ మహిళకు రిజర్వ్ చేయబడింది. ఆ సమయంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ నుంచి గుంటి రజనీ చైర్‌పర్సన్‌గా ఎన్నికై పూర్తి కాలం బాధ్యతలు నిర్వహించారు. అంతకుముందు 2015లో నగర పంచాయతీగా ఉన్నప్పుడు పాలెల్లి రామచంద్రయ్య, అనంతరం నాగేల్లి వెంకటనారాయణ గౌడ్ చైర్మన్లుగా పనిచేశారు. **2. మున్సిపాలిటీ విస్తరణ – కొత్త సమీకరణాలు**ఇటీవల ప్రభుత్వం నర్సంపేట మున్సిపాలిటీని భారీగా విస్తరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. విలీనగ్రామాలు:మాదన్నపేట, నాగుర్లపల్లి, మహేశ్వరం,ముగ్దుమ్ పురం, రాజపల్లె,ముత్తోజిపేట, రాజుపేట,రాములు నాయక్ తండా,పర్శ్ నాయక్ తండా వంటి 9 గ్రామాలు మున్సిపాలిటీలో చేరాయి. వార్డుల పెంపు:గతంలో 24 వార్డులు ఉండగా, తాజా విస్తరణతో వార్డుల సంఖ్య 30కి పెరిగింది.

మిగతా 4లో...

# సూదగాని కుమార స్వామి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం



**రాయపర్తి జనవరి 18 ప్రజా జ్యోతి:** రాయపర్తి మండలం,వెంకటేశ్వర పల్లి గ్రామంలోఆదివారం గ్రామానికి చెందిన సుదగాని కుమారస్వామి అనారోగ్యంతో మరణించగా,వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, వారి కుటుంబానికి 11,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించిన బాల్య స్నేహితులుఆర్థిక సహాయం చేసిన వారు: మంద యాకుబ్ రెడ్డి,కాయిత. వెంకన్న,కొనుకటి. మహేందర్,పోలేపల్లి.మల్లేశం కొనుకటి.నర్సిరెడ్డి, కాసోజు.న ర్సింహ చారి ,ఆబోతు. చేరాలుమడిపెద్ది వెంకన్న,శాను .శ్రీనివాస్ ,పెదగాని. నాగరాజు, నరేంద్రుల.రాజు తదితరులు పాల్గొన్నారు.

# పడేండ్ల మీ పాలనలో అరాచకాలు ప్రజలు మర్చిపోలేదు

## -పీసీసీ సభ్యులు పెండెం రామానంద్



**నర్సంపేట జనవరి 18 (ప్రజా జ్యోతి):** నర్సంపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసిన టీపిసిసి సభ్యులు, పెండెం రమానశీద్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీరు ఏం వ్యాపారాలు చేసి వందల కోట్ల రూపాయల ఆస్తులు ఎలా సంపాదించారో ప్రజలకు వివరణ ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని డిమాండ్ చేసిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ నీ చుట్టు పక్కల ఉన్న నాయకులు చేసిన మట్టి దందాలు, భూ కబ్జాలు, గ్రీన్ ల్యాండ్ ఆక్రమణలు వంటి అనేక అక్రమాలు ప్రజలంతా గమనిస్తున్నారని,నైతిక విలువలు లేని రాజకీయ లబ్ధి కోసం వ్యాఖ్యలు చేయడం తగదని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిపై మండిపడ్డారు.మా ఎమ్మెల్యే మాధవరెడ్డి కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపడుతున్నారని అభివృద్ధిని ప్రజలు స్పష్టంగా గమనిస్తున్నారని తెలిపారు పదేండ్లు అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా సొంత ప్రయోజనాల కోసం కమిషన్ల కోసం దందాలు చేసి వందల కోట్లను సంపాదించుకున్న మీరు మా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గురించి మా పార్టీ నాయకులపై మాట్లాడే నైతిక హక్కు లేదని పదేండ్లు మీరు చేసిన అరాచకాలు ఇంకా ప్రజలు మర్చిపోలేదని అన్నారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, వరంగల్ జిల్లా ఓబీసీ అధ్యక్షులు ఓర్సు తిరుపతి,మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్,నర్సంపేట పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బల రమణారెడ్డి, మాదాసి రవి, పంబి వంశీకృష్ణ, మాజీ ఎంపిటిసి చింతల సాంబ రెడ్డి, నర్సంపేట పట్టణ మహిళా అధ్యక్షురాలు ధోని కీర్తన, బాణాల ప్రసన్న శ్రీను ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు



**పాలకుర్తి జనవరి19/ ప్రజా జ్యోతి/** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్వర్గీయ నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతిని ఆదివారం మండల కేంద్రంలోని ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గజ్వేల్లీ వెంకన్నమాట్లాడారు. ఎన్టీఆర్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే పేదలకు స్వేచ్ఛ స్వతంత్యాలు లభించా యని ఎస్సీ , ఎస్టీ , బీసీ , మైనార్టీ వెనుకబడిన వర్గాలకు రాజకీయాలలో అవకాశాలు కల్పించిన గొప్ప నాయకుడుని తెలిపారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి గొప్ప నాయకుడని పాలన దక్షతతో బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించి పేదల దేవుడుగా నిలిచిన రెండు రూపాయలకు కిలో బియ్యం , మండల వ్యవస్థ ఏర్పాటు చేయడం , ఆడపిల్ల కు ఆస్తిలో సమాన హక్కు చట్టాన్ని తీసుకురావడం చరిత్ర గల నాయకుడని అన్నారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్ద వంగర అడక్కు కమిటీ మెంబర్ బయ్యన బిక్షపతి మండల మండల నాయకులు రమేష్ ఎల్లయ్య , ఉపేందర్ రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లేతాకుల వెంకటమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన

## మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి జనవరి 18 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలోమాజీ సర్పంచ్ లేతకుల యాదవ రెడ్డి తల్లి లేతకుల వెంకటమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించినరాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్ , ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు రంగారెడ్డి, బుచ్చిరెడ్డి యాక స్వామి తదితరులు మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వివేకవర్ధని ఎయిడెడ్ స్కూల్ 1988 - 89 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**నర్సంపేట జనవరి 18 (ప్రజా జ్యోతి ):** నర్సంపేటలోని శ్రీ వివేకవర్ధని ఎయిడెడ్ స్కూల్ 1988 - 1989 పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు 38 సంవత్సరాల తర్వాత కలుసుకొని ఎంతో ఆనందంగా కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారుద.నాడు పూర్వ విద్యార్థులుగా ఉండి నేడు తల్లిదండ్రులుగా తాతలుగా అయిన తర్వాత కలుసుకొని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఒకరినొకరు ఎంతో ఆప్యాయంగా కలుసుకున్నారు పట్టణంలోని వివేకవర్ధిని పాఠశాలలో 1988 - 89 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆదివారం పాకాల లో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ నర్సంపేటలో కొయ్యడి రామకృష్ణయ్య గారు స్థాపించిన పాఠశాల ఎంతోమంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిందని ఎంతోమంది వివిధ రంగాలలో ప్రయోజకులు అయ్యారని రామకృష్ణయ్య సేవలు మరువలేవని అన్నారు ఈ సందర్భంగా చదువులు నేర్పిన గురువులు అయినా స్వర్గీయ రామకృష్ణయ్య సతీమణి సరళ ఉపాధ్యాయులు మచ్చిక లక్ష్మీనారాయణ, అంబటి సత్యనారాయణ రాజు, గండికోట బిక్షపతి, మెడతాటి వెంకట కృష్ణారావు, బూరుగు వెంకటేశ్వర్లు, గుల్లపల్లి ఉమేందర్ లకు విద్యార్థులు పాదాభివందనాలు చేసి శాలువాలు మెమొంటోలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో గీసుకొండ మాజీ ఎంపీపీ భీమ గాని సౌజన్యతో పాటు రామకృష్ణయ్య కుమారుడు వివేక వర్ధిని పాఠశాల కరస్పాండెంట్ కొయ్యడి సనత్ కుమార్ పాల్గొన్నారు. పాఠశాలలో చదివిన విద్యార్థులు రడం శ్రీనివాస్, నల్లగొండ కోటి, గణపురం సురేష్, గోపు మహేందర్ రెడ్డి, నాంపల్లి శ్రీనివాస్, రాయరాకుల సారంగపాణి, చీకటి రమేష్, మునిగాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

## -టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు ఒక్క రామచంద్రయ్య



**రఘునాథపల్లి, జనవరి 18 ( ప్రజాజ్యోతి):**టిడిపి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు బొక్కా రామచంద్రయ్య( చంద్రబాబు) ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి టిడిపి పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు.అనం తరం ఎన్టీఆర్ చిత్రపటానికి ఆయన పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. తదనంతరం ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొం దిన రఘునాథపల్లి గ్రామ సర్పం చ్ బొల్లం ఉమాదేవి -రాజీవ్ లను టీడీపీ పార్టీ నాయకులంతా కలిసి వారిని శాలువతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు ఎడ్ల మల్లేశం, ఉమ్మగొని నరసయ్య,ఎండి జహంగీర్, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి కొంగరి నర్సింగరావు, ఎన్టీఆర్ అభిమానులు గబ్బేట మాజీ సర్పంచ్ రంగు అంజన్న, పెద్దగోని ఉప్పలయ్య,మహమ్మద్ యాకూబ్,జిల్లా నాయకులు బస్సాటి తానాజీ,అడ్డూరి శ్రీనివాస్,తూడి యాదగిరి, ఉమ్మగొని శ్రీహరి,మాల మల్లేశం, దశరథ,యాదగిరి,ఇమ్మడిశెట్టి నాగేష్,శ్రీనివాస్,వెంకటస్వామి, బుచ్చన్న ,మండల తెలుగు యువత అధ్యక్షులు మాస శంకు, కార్యదర్శి కర్ర వంశీ,రామారావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి గా నాళ్ళం సంపత్ కుమార్ గౌడ్

**రాయపర్తి జనవరి 18 ప్రజా జ్యోతిః**
తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి గా రాయపర్తి మండలం కొత్తూరు గ్రామానికి చెందిన నాళ్ళం సంపత్ కుమార్ గౌడ్ ను నియమించినట్లు తెలంగాణ గౌడ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ గౌడ్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం నియామక పత్రం నాళం సంపత్ కుమార్ గౌడ్ కు లక్ష్మణ్ గౌడ్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ గత కొన్ని సంహోత్సరాలుగా గౌడ సంఘం కొరకు సంపత్ కుమార్ గౌడ్ చేస్తున్న కృషి ని చూసి రాష్ట్ర కార్యదర్శి గా నిమించడం జరిగిందన్నారు.సంఘ అభివృద్ధి కి గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు సంపత్ కుమార్ గౌడ్ కృషి చేస్తారని ఆశిస్తూ రాష్ట్ర కార్యదర్శి గా నియమించడం జరిగిందని, ఈ నియామకం నేటి నుండి అమలులోకి వస్తుందన్నారు.తన నియామకం కొరకు సహకరించిన తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టా పురం ఏకాంతం గౌడ్, జిల్లా అధ్యక్షులు కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్ లకు సంపత్ కుమార్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సంపత్ గౌడ్ మాట్లాడుతూ గౌడ సంఘం అభివృద్ధి కొరకు, గౌడ కులస్తులు రాజ్యాధికారం సాధించేందుకు కృషి చేస్తానని నాళ్ళం సంపత్ కుమార్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టాపురం ఏకాంతం గౌడ్, జిల్లా అధ్యక్షులు కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, చెంగల ఏకాంబరం గౌడ్, టైగర్ రమేష్ గౌడ్, దొమ్మటి రాజు గౌడ్, కక్కెర్ల శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్కపై అనవసర ఆరోపణలు తగవు

**- అభివృద్ధిని జీర్ణించుకోలేకే బిఆర్ఎస్ నాయకులు దుష్ప్రచారం**

**-రాత్రింబవళ్లు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ -కొండాయి బ్రిడ్జి రోడ్ల నిర్మాణాలు అద్భుతంగా కొనసాగుతున్నాయి.**

**-కాంగ్రెస్ పార్టీ నాయకులు కురుసం మహేష్**

**ఏటూర్ నాగారం జనవరి 18 ప్రజా జ్యోతి :**
మేడారం జాతర వంటి ప్రపంచ ప్రఖ్యాత ఆదివాసీ పండుగను మరింత ఘనంగా నిర్వహించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు. మేడారం జాతర మరింత సౌకర్యవంతంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులపై బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమైనవని స్పష్టమవుతుంది. అని ఏటూర్ నాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కురుసం మహేష్.గంపల శివ అన్నారు. మంత్రి ధనసరి అనసూయా డాక్టర్ సీతక్క ఆదేశాల మేరకు ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు ఏటూర్ నాగారం మండలశిలోని కొండాయి బ్రిడ్జి జంపన్న వాగు పై తాత్కాలిక నిర్మించిన రోడ్డు ను ఆదివారం కొండాయి. దొడ్ల. మల్యాల గ్రామ నాయకులతో కలిసి రోడ్డు పనులు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.బిఆర్ఎస్ నాయకులు కావాలని తప్పుదారి పట్టిస్తూ విమర్శలు చేయడం దురదృష్టకరం. ముఖ్యంగా మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క పై ఆరోపణలు చేయడం పూర్తిగా అనుచితమని ప్రజలు స్పష్టంగా చెబుతున్నారు. అన్నారు.మేడారం జాతర ఏర్పాట్లలో భాగంగా రోడ్లు, వసతి సదుపాయాలు, భద్రత, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం వంటి కీలక అంశాలపై మంత్రి సీతక్క వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేస్తూ, రాత్రి వేళల్లో సైతం క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసి పనులను పరిశీలించడం ఆమె నిబద్ధతకు నిదర్శనం.ప్రత్యేకంగా కొండాయి బ్రిడ్జి నిర్మాణం, జాతర ప్రాంతానికి వెళ్లే ప్రధాన మార్గాల అభివృద్ధి వంటి పనులు అత్యంత నాణ్యతతో, వేగంగా కొనసాగుతున్నాయి. అయినప్పటికీ



వాటిని 'దుబ్బ రోడ్లు' అంటూ దుష్ప్రచారం చేయడం బిఆర్ఎస్ నాయకుల రాజకీయ ద్వేషాన్ని మాత్రమే బయటపెడుతోంది.ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు ప్రజల కళ్లముందే అద్భుతంగా సాగుతున్నాయి. వాటిని ప్రత్యక్షంగా చూసిన స్థానికులు, భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తుంటే, రాజకీయ ప్రయోజనాల కోసం అసత్య ప్రచారాలు చేయడం ప్రజాస్వామ్యానికి మచ్చగా మారుతోంది.అభివృద్ధిని అడ్డుకునేలా, ప్రజలను తప్పుదారి పట్టించేలా చేసే ఈ తరహా విమర్శలను ప్రజలు ఇకపై సహించరని స్పష్టమవుతోంది. మంత్రి సీతక్క నిజాయితీ, కష్టపడి చేసే పనితనం మేడారం జాతర అభివృద్ధిలో స్పష్టంగా కనిపిస్తోందని, అభివృద్ధిని జీర్ణించుకోలేకే బిఆర్ఎస్ నాయకులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు. బడే నాగ జ్యోతి. భూక్యా జంపన్న లు విమర్శలకు దిగుతున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు ఘాటుగా స్పందిస్తున్నారు అభివృద్ధి పనులు అడ్డుకోవడం లాంటి పనులు మానుకోకపోతే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు.

# క్రీడలు గ్రామ ప్రజల ఐక్యతకు స్పూర్తినిస్తాయి

**నర్సంపేట జనవరి 18 (ప్రజా జ్యోతి):**
నర్సంపేట పెద్ది యువసేన లక్నేపెల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడోత్సవాలలో పాల్గొన్నా మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి నర్సంపేట రూరల్ మండలం లక్నేపెల్లి ఉమ్మడి గ్రామ పంచాయతీ పరిధిలో పెద్ది యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామీణ క్రీడోత్సవాల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి,సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన క్రీడోత్సవాలు గ్రామ ప్రజల యొక్క ఐక్యతను తెలియజేస్తాయి యువత ముఖ్యంగా ఇలాంటి క్రీడలు నిర్వహించడం వల్ల క్రీడా స్పూర్తి పెంపొందుతుంది గ్రామీణ ప్రాంతాలలో,గ్రామీణ క్రీడోత్సవాల వలన మానసిక ఉల్లాసం, ఆరోగ్యం లభిస్తుంది.ఈ క్రీడోత్సవాలను నిర్వహించిన లక్నే పెల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖకు పెద్ది యువసేన సభ్యులకు,



ప్రజాప్రతినిధులకు యువకులకు ,క్రీడోత్సవాల్లో పాల్గొన్న గ్రామస్తులందరికీ నా శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గ్రామ పార్టీ అధ్యక్షుడు, మండల యూత్ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్లు, ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు యూత్ నాయకులు , గ్రామ పార్టీ నాయకులు గ్రామస్తులు క్రీడాకారులు,మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**మంగపేట, జనవరి 18 ప్రజా జ్యోతి:**
తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, దివంగత నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి వేడుకలను ఆదివారం మంగపేట మండల కమ్మ సంఘం, ఎన్టీఆర్ అభిమానులు, టీడీపీ అభిమానుల ఆధ్వర్యంలో మంగపేట మండల కేంద్రంలో, వాడగూడెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని గంపోనిగూడెంలో ఎన్టీఆర్ చిత్రపటానికి, వాడగూడెంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా శ్రీ గణపతి దేవ కాకతీయ కమ్మ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు సూరపనేని నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ మంగపేట మండల అధ్యక్షుడు భవనం శ్రీనివాసరెడ్డి, పలువురు ఎన్టీఆర్ అభిమానులు మాట్లాడుతూ నిరుపేదల ఆరాధ్యుడు ఎన్టీఆర్ అని, తెలుగు జాతి ఔన్నత్యాన్ని, ఖ్యాతిని ప్రపంచం నలుమూలలా చాటి చెప్పిన మహనీయుడని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడి, పేద ప్రజల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అన్న సూక్తిని మొదటిసారిగా రాజకీయాలకు పరిచయం చేసిన మానవతావాది, నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. కిలో రెండు రూపాయలకే బియ్యం పథకం, తెలంగాణ సమాజాన్ని పట్టిపీడిస్తున్న పటేల్ పట్వారి వ్యవస్థ నిర్మూలన, మండల వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకు పాలన, స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు, బీసీ సాధికారత, ఎస్సీ ఎస్టీ మైనార్టీ పథకాలు, ఆడపడుచులకు ఆస్తిలో సమాన హక్కు, మహిళా రిజర్వేషన్లు బలపరిచిన ఘనత ఎన్టీఆర్ కి దక్కుతుంది. సినీ, రాజకీయ రంగాల్లో మకుటం లేని మహారాజుగా నిలిచిన అన్న ఎన్టీఆర్ తెలుగు ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ గణపతి దేవ కాకతీయ కమ్మ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు సూరపనేని నాగేశ్వరరావు, కమ్మ సంఘం నాయకులు, టీడీపీ నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు కొత్త గోపాల్ రావు, కొత్త శ్రీనివాసరావు, భవనం శ్రీనివాసరెడ్డి, జాగర్లమూడి నాగేశ్వర రావు, మన్నెం నాగేశ్వర రావు, నర్ర శివప్రసాద్, ఎల్వీజీ.నాయుడు, వల్లెపల్లి శివప్రసాద్, తోట రమేష్, నల్లూరి పద్మారావు, బండ్ల మధు ప్రసాద్, మోర్తాల భాస్కరరెడ్డి, పోతుమర్తి రమేష్, దూళిపాల విజయ్, పోలిన హరిబాబు, యడ్లపల్లి నాగేశ్వర రావు, సోంపల్లి రామకోటేశ్వర రావు, గంటా రామారావు, నల్లూరి పేరయ్య, కంచర్ల రాంబాబు, పాలేటి ఆంజనేయులు, పొన్నం రాంబాబు, సోలిపురం కుమారస్వామి రెడ్డి, యర్రం నరేందర్రెడ్డి, పొద ధర్మతేజ, కాకర్ల శ్రీనివాసరావు, గోదా శ్రీనివాసరెడ్డి, కాంద్రు నాగేశ్వరరావు , ముళ్ళపూడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

**నర్సంపేట జనవరి 18 (ప్రజా జ్యోతి):**
నర్సంపేట, మున్సిపాలిటీ పరిధిలోని ముత్తోజిపేట గ్రామంలో 80 లక్షలతో సెంటర్ లైటింగ్స్, నాలుగో వార్డులో 30 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి,అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధికి అడ్డుపడుతున్న ఏటూరునాగారం సర్పంచ్ శ్రీలత

## బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబు



**ఏటూర్ నాగారం జనవరి 18 ప్రజా జ్యోతి :** జరుగుతున్న సైడ్ డ్రైన్ పనులకు అడ్డుపడి జే సి బి తో దౌర్జన్యముగా పూడ్చి వేసిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులుసర్పంచ్ గా గెలిచిన నేల రోజులకే నిరుపేద వాడాలలో జరగవలసిన అభివృద్ధి కి అడ్డుపడటం ఏంటి ఏటూరునాగారం ప్రజలు ఒక్కసారి ఆలోచించండి.మండల కాంగ్రెస్ నాయకులు చిటమట రఘు అన్నారు. ఏటూర్ నాగారం మండల కేంద్రంలో ఆదివారం ఆయన స్థానిక పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూపది సంవత్సరాలు బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తమరు కొంతకాలంగా ములుగు జిల్లా పార్టీ అధ్యక్షులుగా ఉన్నారు.అప్పుడు తెలంగాణ రాష్ట్రానికి సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నారు కేటీఆర్ ఐటీ మంత్రిగా ఉన్నారు.ఎర్రవెల్లి దయాకర్ రావు పంచాయతీరాజ్ శాఖమంత్రి గా ఉన్నారు.సత్యవతి రాథోడ్ గిరిజన శాఖ మంత్రిగా శిశు సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్నారు.ఎంపీ కవిత ఉన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రిగా సత్యవతి రాథోడ్ ఉన్నారు.కేసీఆర్ సీఎం మీ చుట్టమే బాబాయ్ కె టి ఆర్ ని అన్నా అంటారని,ఎర్రబెల్లి దయాకర్ రావు ని అన్న అంటారని నాటి నుండి వీళ్ళందరూ మీ చుట్టాలే కదా.ఏటూరునాగారంలో తమరి ఇంటికి వచ్చిపోయిన మంత్రులు చాలా మంది ఉన్నారు. ఆ రోజు కూడా తమరి ఇంటి వద్ద చాలా బురదగా ఉన్నప్పుడు మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు సత్యవతి రాథోడ్ తమరి ఇంటికి వచ్చినారు. ఆరోజు అభివృద్ధి చేయాలనేది ఆలోచన రాలేదా మీకు జడ్పీటీసీ గా కుసుమ జగదీష్ ని గెలిపిస్తే మేము అధికారంలో ఉన్నాము అందరూ నా చుట్టాలు 100 కోట్ల రూపాయలు తెచ్చి ఏటూరునాగారశీ గ్రామాని దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తానని ప్రజలను మోసం చేసి ఓట్లు వేయించుకున్నది మీరు కాదని అడుగుతున్నాము.అప్పుడు ఏటూరునాగారశీ అన్ని విధాల అభివృద్ధి చేస్తాననే ఆలోచన తమరికి రాలేదని, గ్రామంలో రోడ్లు సైడ్ డ్రైన్ లేదు అనే విషయాన్ని మీ టిఆర్ఎస్ ప్రభుత్వశీ అధికారంలో ఉన్నప్పుడు మంత్రుల దృష్టికి తీసుకుపోయి సీసీ రోడ్లు. సైడ్ డ్రైన్ ఎందుకు మంజూరు చేయించలేదని అడుగుచున్నాము అప్పుడు లేని ప్రేమను ఇప్పుడు చూపిస్తున్నది ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినాకా సీతక్క మంత్రి అయ్యాక రెండున్నర సంవత్సరాలలో మంత్రి సీతక్క చొరవ తో వందల కోట్ల రూపాయలతో ఏటూరునాగారశీ అభివృద్ధి చేసి చూపించాము . సెంటర్ లైటింగ్ సిస్టం , బస్సు డిపో మంజూరు చేయడం జరిగింది.జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో , ఎస్సీ సబ్ ప్లాన్ లో లో సీసీ డ్రైనేజీ సిసి రోడ్లు. 15 కోట్ల సి సి రోడ్డు సైడ్ డ్రైన్ చేయించడం దేవుళ్ళ గుడులకు, మసీదు లకు, ఈద్గలకు, ఖాబరస్తాన్, చర్చిలకు, పాఠశాలలకు, వైద్యశాల, కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేసినాము.బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ బాబు శనివారం ప్రెస్ మీట్ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకున్న హామీలు ఏమైందని మాట్లాడుతున్నారు. లక్ష్మణ్ బాబు మీరు 10 సంవత్సరాల అధికారంలో ఉండి మీరు చేసింది ఏమిలేదు. మోసపూరితమైన వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన బి ఆర్ ఎస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చింద అని అడుగుతున్నాము. బంగారు తెలంగాణ అన్నారు ఏమైంది. ఇంటికో ఉద్యోగం అన్నారు ఏమైంది. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానన్నారు ఏమైంది. దళితులకు 3ఎకరాల భూమి ఇస్తా అన్నారు ఏమైంది. రైతు రుణమాఫీ అన్నారు చేసినారా ఏమైంది. కేజీ టు కేజీ ఉచిత విద్య అన్నారు ఏమైంది.కాంట్రాక్టు ఉద్యోగాలన్నీ పర్మినెంట్ చేస్తానన్నారు ఏమైంది నియోజకవర్గానికి లక్ష ఎకరాలకు నీరుస్తానన్నారు ఏమైంది.గ్రామ జ్యోతి ఏమైంది మన ఊరు మన ప్రణాళిక ఎటు పోయింది.దళితున్ని ముఖ్యమంత్రి చేస్తాను అన్నారు ఏమైంది బాబు తెలంగాణ రాష్ట్రం 17వేల కోట్ల మిగులు బడ్జెట్తో దేశంలోనే రెండోవ ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ చేతిలో పెడితే తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిండు. అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చాం.ఉచిత బస్సు ప్రయాణం. 200యూనిట్ల కరెంటు ఫ్రీ,2 లక్షల రుణమాఫీ, సన్న బియ్యం పంపిణీ,కొత్త రేషన్ కార్డుల పంపిణీ,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్,10 లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ హెల్త్ ఇన్సూరెన్స్, విద్యా, వైద్యం ప్రజలకు అందుబాటులకు తెచ్చాం,మహిళలకు వడ్డీ లేని రుణాలు,251కోట్ల రూపాయిలతో మేడారాన్ని అభివృద్ధి చేశాం, తెలంగాణ ప్రజలందరూ చూస్తున్నారు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు.

# నర్సంపేట మున్సిపాలిటీలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి



**నర్సంపేట జనవరి 18 (ప్రజా జ్యోతి ):**

నర్సంపేట గత రిజర్వేషన్లు పాలన నర్సంపేట మున్సిపాలిటీ గత ఎన్నికల (2020) సమయంలో బీసీ మహిళకు రిజర్వ్ చేయబడింది. ఆ సమయంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ నుంచి గుంటి రజనీ చైర్పర్సన్గా ఎన్నికై పూర్తి కాలం బాధ్యతలు నిర్వహించారు. అంతకుముందు 2015లో నగర పంచాయతీగా ఉన్నప్పుడు పాలెల్లి రామచంద్రయ్య, అనంతరం నాగేల్లి వెంకటనారాయణ గౌడ్ చైర్మన్లుగా పనిచేశారు. **2. మున్సిపాలిటీ విస్తరణ - కొత్త సమీకరణాలు**ఇటీవల ప్రభుత్వం నర్సంపేట మున్సిపాలిటీని భారీగా విస్తరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. విలీనగ్రామాలు:మాదన్నపేట, నాగుర్లపల్లి, మహేశ్వరం,ముగ్దుమ్ పురం, రాజపల్లె,ముత్తోజిపేట, రాజుపేట,రాములు నాయక్ తండా,పర్శ్ నాయక్ తండా వంటి 9 గ్రామాలు మున్సిపాలిటీలో చేరాయి. వార్డుల పెంపు:గతంలో 24 వార్డులు ఉండగా, తాజా విస్తరణతో వార్డుల సంఖ్య 30కి పెరిగింది. జనాభా కూడా 60 వేల మార్కును దాటడంతో ఇది గ్రేడ్-2 మున్సిపాలిటీగా అప్గ్రేడ్ అయ్యే అవకాశం ఉంది. 3.ప్రస్తుత రిజర్వేషన్ల ఉత్కంఠవచ్చే ఎన్నికల కోసం నర్సంపేట చైర్మన్ పదవి ఏ వర్గానికి దక్కుతుందనే దానిపై చర్చ జోరుగా సాగుతోంది. గతంలో బీసీ మహిళ, జనరల్ మహిళా కోటాలో పదవులు దక్కాయి.ఈసారి బీసీ జనరల్ లేదా ఎస్సీ సామాజిక వర్గానికి చైర్మన్ పీఠం దక్కవచ్చని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మరోవైపు, వరంగల్ జిల్లా పరిషత్ చైర్మన్ పదవి ఎస్టీ జనరల్కు రిజర్వ్ కావడంతో, నర్సంపేట నియోజకవర్గ నేతలు ఆ పదవిపై కూడా కన్నేశారు. 4.రాజకీయ పార్టీల వ్యూహాలునర్సంపేటలో ప్రధానంగా కాంగ్రెస్ బీఆర్ఎస్ మధ్య హోరాహోరీ పోరు కనిపిస్తోంది. -కాంగ్రెస్:ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నేతృత్వంలో మున్సిపాలిటీపై పట్టు సాధించేందుకు కాంగ్రెస్ వ్యూహాలు రచిస్తోంది. ప్రభుత్వం చేపట్టిన విలీన ప్రక్రియ తమకు కలిసి వస్తుందని ఆ పార్టీ నమ్ముతోంది. -బీఆర్ఎస్:మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో గులాబీ శ్రేణులు క్షేత్రస్థాయిలో సన్నద్ధమవుతున్నాయి. గత పాలనలో చేసిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. -బీజేపీ:గతంతో పోలిస్తే బలం పెంచుకున్న బీజేపీ, ఈసారి కింగ్ మేకర్ పాత్ర పోషించాలని చూస్తోంది.నర్సంపేటలో కొత్తగా చేరిన గ్రామాల ఓటర్లు మున్సిపల్ ఎన్నికల్లో నిర్ణయాత్మక శక్తిగా మారబోతున్నారు. రిజర్వేషన్ల అధికారిక ప్రకటన వెలువడగానే అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ మరింత వేగవంతం కానుంది.

# తెలుగువారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన మహనీయుడు ఎన్టీఆర్

## టిడిపి నర్సంపేట ఇన్చార్జ్ అడప నర్సింహారావు





**నర్సంపేట జనవరి 18 (ప్రజా జ్యోతి):** నర్సంపేట విశ్వవిఖ్యాత నట సార్వభౌమ పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి వేడుకలు నర్సంపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. తదనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నర్సంపేట ఇంచార్జ్ అడప నర్సింగరావు మాట్లాడుతూ రాజకీయాల్లో ఎస్సీ ఎస్టి బీసీ మైనార్టీలకు అలాగే వెనుకబడిన వర్గాల వారికి రాజకీయంగా అవకాశాలు కల్పించిన గొప్ప నాయకుడు ఎన్టీ రామారావు,రెండు రూపాయలకు కిలో బియ్యం ఆడపిల్లలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారు.తెలంగాణలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తీసుకురావాలని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.29- 3- 1982 హైదరాబాదు నగరంలో న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో అభిమానుల మధ్య తెలుగుదేశం పార్టీ నామకరణం చేసినాడు ప్రజల కోసం ప్రజా సంక్షేమం కోసం మీరు వేసిన బాటనే రేపటి చరిత్రకు దారి. తెలుగు జాతి ఖ్యాతి ప్రపంచవ్యాప్తంగా చేసిన మహానీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కొక్కు జంపయ్య అల్లాడి వెంకట్ నారాయణ పంచమర్తి రామారావు తోట వెంకన్న చందు కొంగర నాగేశ్వరరావు కుర్ర రాజు సెంచరావు పాల్గొన్నారు.

# తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి గా నాళ్ళం సంపత్ కుమార్ గౌడ్

**రాయపర్తి జనవరి 18 ప్రజా జ్యోతి:**

తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి గా రాయపర్తి మండలం కొత్తూరు గ్రామానికి చెందిన నాళ్ళం సంపత్ కుమార్ గౌడ్ ను నియమించినట్లు తెలంగాణ గౌడ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ గౌడ్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం నియామక పత్రం నాళం సంపత్ కుమార్ గౌడ్ కు లక్ష్మణ్ గౌడ్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ గత కొన్ని సంహోత్సరాలుగా గౌడ సంఘం కొరకు సంపత్ కుమార్ గౌడ్ చేస్తున్న కృషి ని చూసి రాష్ట్ర కార్యదర్శి గా నిమించడం జరిగిందన్నారు.సంఘ అభివృద్ధి కి గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు సంపత్ కుమార్ గౌడ్ కృషి చేస్తారని ఆశిస్తూ రాష్ట్ర కార్యదర్శి గా నియమించడం జరిగిందని, ఈ నియామకం నేటి నుండి అమలులోకి వస్తుందన్నారు.తన నియామకం కొరకు సహకరించిన తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టా పురం ఏకాంతం గౌడ్, జిల్లా అధ్యక్షులు కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్ లకు సంపత్ కుమార్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సంపత్ గౌడ్ మాట్లాడుతూ గౌడ సంఘం అభివృద్ధి కొరకు, గౌడ కులస్తులు రాజ్యాధికారం సాధించేందుకు కృషి చేస్తానని నాళ్ళం సంపత్ కుమార్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టాపురం ఏకాంతం గౌడ్, జిల్లా అధ్యక్షులు కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, చెంగల ఏకాంబరం గౌడ్, టైగర్ రమేష్ గౌడ్, దొమ్మటి రాజు గౌడ్, కక్కెర్ల శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


తెలంగాణ గౌడ సంఘం
TELANGANA GOUD SANGAM
Palle Laxman Rao Goud
Founder & State President
President, Goud Hostel
Mobile : 9391038822
Date 17/01/2026
ఉత్తర్వులు

# కోట్లాది రూపాయల ప్రభుత్వ సొమ్మును కొల్లగొట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

## నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి

**నర్సంపేట జనవరి 18 (ప్రజా జ్యోతి)**: నర్సంపేట ఇందిరమ్మ ఇండ్ల పేరు మీద కోట్లాది రూపాయల మట్టి దందా చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వ అధికారులు.నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,పోలీస్,రెవిన్యూ,మున్సిపాలిటీ,ఇరిగేషన్,మైనింగ్,ఐటిడిఎ అధికారులు కలిసి చేసిన మట్టి దందా,యొక్క అన్ని ఆధారాలను శాటిలైట్ ద్వారా బి ఆర్ ఎస్ పార్టీ సేకరించింది.దీనిపైనా బిఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ ద్వారా హైకోర్టులో పిల్ దాఖలు చేస్తుంది.కోట్లాది రూపాయల ప్రభుత్వ సొమ్ము కొల్లగొట్టినా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారుల పైన విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలి నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అండదండలతోనే మైనింగ్ దందా.నర్సంపేట నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అండతో, పోలీస్ అధికారులు, మైనింగ్ అధికారుల సహకారంతో మైనింగ్ మోరం దండ యదేచ్ఛగా కొనసాగుతున్నది.నర్సంపేట మండలం రాజుపేట ఏజెన్సీ శివారు ముత్యాలమ్మ తండా గ్రామపంచాయతీ పరిధిలో మట్టిని తోడి సొమ్ము చేసుకుంటున్నారు.మున్సిపాలిటీ అధికారులు, మైనింగ్ అధికారులు, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులకు కూడా ఇందులో వాటాలు ఉన్నాయి. రాత్రంతా ఇతర ప్రాంతాలకు కూడా వందల టిప్పర్ల పురం తరలిస్తూ దందా సాగిస్తున్నారు.పిశాచట్టం వన్ ఆఫ్ సెవెన్ టీ చట్టాలకు తూట్లు పొడుస్తూ అధికార పార్టీ నాయకులు దందా కొనసాగిస్తున్నారు. ఒకే సిండికేట్ ద్వారానే జరగాలని చెప్పి మిగతా వాళ్లను మనం తరలించకుండా బెదిరింపులకు పాల్పడుతున్నార.దాడులు చేయడం, మహిళలను కొట్టడం, దూషించడం,పోలీసులు



బెదిరించడం చేస్తున్నారు.దామెర చెరువులో లోతుగా మట్టి తవ్వడం వల్ల ఊటలు వచ్చి భవిష్యత్తులో మెడికల్ కళాశాలకు సమస్య ఉంది అని ఎన్ఐఏ అధికారులు చెప్పినప్పటికీ పట్టించుకునే నాథుడే లేడు,నిబంధనల ప్రకారం ఎంత లోతు,ఎంత వెడల్పు తీసినటువంటి వివరాల సేకరణ కూడా చేయడం జరిగింది. నిబంధనలకు విరుద్ధంగా మట్టి ని తవ్వుతున్నారు. దీనిపై ప్రత్యేక విచారణ జరగాలని, ఈ విచారణ ప్రభుత్వానికి ఎన్ని చెప్పినా వాళ్ళు పట్టించుకోవడం లేదు.నర్సంపేటలో దొంగలు, చీకటి కలిసి దోపిడీ అరాచకాలకు తెలియజేయడంతో వీరి ఆగడాలను అడ్డుకునే నాథుడే కరువయ్యాడు.హైకోర్టులో వీళ్ళందరి పైన బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కమిటీ ద్వారా ఆధారాలతో పిల్ దాఖలు చేయనున్నాం.ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, ఖానాపూర్ మాజీ ఎంపీపీ, జిల్లా నాయకులు,పట్టణ పార్టీ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్లు,బి ఆర్ టీ యు జిల్లా అధ్యక్షులు, క్లస్టర్ బాధ్యులు పట్టణ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# దయ్యాలు వేదాలు వల్లించినట్లుంది బిఆర్ఎస్ తీరు

**నల్లబెల్లిలో భూకబ్జాల సంస్కృతి తెచ్చింది మీరే**

**ప్రభుత్వ భూములను కాపాడే పోరాటంలో చిత్తశుద్ధి నిరూపించుకోండి**

**బిఆర్ఎస్ నేతలపై మండల కాంగ్రెస్ అధ్యక్షులు తిరుపతి రెడ్డి ధ్వజం**



**నల్లబెల్లి, జనవరి 18( ప్రజా జ్యోతి)**: గత పదేళ్లలో నల్లబెల్లి మండలంలో భూకబ్జాల సంస్కృతిని పెంచి పోషించిన బిఆర్ఎస్ నాయకులు, నేడు పత్రికా సమావేశాల్లో నీతులు మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.నల్గొండ, రంగారెడ్డి జిల్లాలకే పరిమితమైన నయీం నేర సామ్రాజ్య సంస్కృతిని నల్లబెల్లి మండలానికి పరిచయం చేసిన నీచ చరిత్ర బిఆర్ఎస్ నాయకులదని దుయ్యబట్టారు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు పరిమితమైన భూ కబ్జాలను కుగ్రామాలకు సైతం విస్తరించిన ఘనత వారిదేనని ఎద్దేవా చేశారు. అధికారులను భయభ్రాంతులకు గురిచేసి, రికార్డులు తారుమారు చేసి ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్నారని ఆరోపించారు.ప్రభుత్వ ఆస్తులను కాపాడి ప్రజా ప్రయోజనాలకు వాడాలని కాంగ్రెస్ పోరాడుతుంటే, సామాన్యులను ముంచిన దొంగలను కాపాడేందుకు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నాయకత్వంలోని బిఆర్ఎస్ శ్రేణులు ప్రయత్నించడం సిగ్గుచేటు అని తిరుపతి రెడ్డి మండిపడ్డారు. పెద్ది సుదర్శన్ రెడ్డి ఇప్పటికైనా భూ కబ్జాదారుల పక్షాన ఉంటారా లేక ప్రభుత్వ ఆస్తులను కాపాడతారా అన్నది స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.?అమాయక ప్రజలకు ఎస్సారెస్పీ భూములను విక్రయించిన దొంగలకు శిక్ష పడేలా చొరవ తీసుకోవాలని కోరారు. తాము పోరాట నాయకులం అని చెప్పుకునే వారు, నల్లబెల్లిలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను విముక్తి చేసే పోరాటంలో అండగా నిలిచి తమ చిత్తశుద్ధిని, పోరాట నైపుణ్యాన్ని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాలోతు ప్రతాప్ సింగ్, మాలోతు చరణ్ సింగ్, దుంపల ఇంద్రారెడ్డి, పెంతల కొమురారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తిని మహేష్, వార్డు సభ్యులు మాసంపెల్లి అఖిల్, మామిడి వేణు, బత్తిని మల్లయ్య, త్యాగరాజు, కోల లింగయ్య, వైనాల సారయ్య, కొండి అశోక్, కన్నెబోయిన సురేష్, కోడూరి సిద్ధు, పొడిటి పవన్, బ్రహ్మ తేజ, బాబు రావు, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లబెల్లిలో ఎర్రజెండా అంకురార్పణ

**ఖమ్మం సభకు బస్సులో తరలివెళ్లిన సీపీఐ శ్రేణులు**

**నల్లబెల్లి, జనవరి 18( ప్రజా జ్యోతి)**: సీపీఐ వందేళ్ల ఉత్సవాల సందర్భంగా ఖమ్మంలో నిర్వహిస్తున్న భారీ



బహిరంగ సభకు నల్లబెల్లి మండలం నుంచి పార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. సీపీఐ జిల్లా, మండల నాయకులు చింతకింది కుమారస్వామి, కడియాల క్రాంతి కుమార్, బీసీ హక్కుల సాధన సమితి మండల కన్వీనర్ చీకటి ప్రకాష్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రం నుంచి సుమారు 50 మంది కార్యకర్తలు, వివిధ ప్రజాసంఘాల నాయకులు ప్రత్యేక బస్సులో ఖమ్మం బయలుదేరారు.నల్లబెల్లి మండల రాజకీయ చరిత్రలో ఇదొక కీలక పరిణామంగా విశ్లేషకులు భావిస్తున్నారు. గతంలో సీపీఎం, ఆపై ఎంసీపీఐ (ప్రజాపంథా), పీపుల్స్ వార్ వంటి మిలిటెంట్ గ్రూపుల ప్రభావం ఉన్న ఈ ప్రాంతంలో, తొలిసారిగా సీపీఐ పార్టీ తరపున ఇంత పెద్ద ఎత్తున కార్యకర్తలు ఖమ్మం సభకు కదలడం విశేషం. దీంతో మండలంలో సీపీఐ పార్టీకి బలమైన పునాది పడిందని (అంకురార్పణ జరిగిందని) స్థానికులు చర్చించుకుంటున్నారు.బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి తనదైన శైలిలో అందరినీ సమన్వయం చేస్తూ పార్టీని బలోపేతం చేస్తున్నారు. తానొవ్వక, ఇతరుల నొప్పించక అన్న రీతిలో అన్ని రాజకీయ పార్టీలు, సామాజిక వర్గాలు, యువత కార్మికులతో సఖ్యతగా ఉంటూ ఎటువంటి అభ్యంతరాలు లేకుండా ఈ జన సమీకరణ చేపట్టారు. సాధారణంగా అధికార పార్టీలకే జన సమీకరణ కష్టతరంగా మారుతున్న తరుణంలో.ఎటువంటి ఆర్భాటాలు, ప్రలోభాలు లేకుండా సొంత ఖర్చులతో కార్యకర్తలు కదలడం కుమారస్వామి పనితీరుకు నిదర్శనమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# పట్టణ సమస్యల పట్ల చిత్తశుద్ధి కలిగిన అభ్యర్థులను గెలిపించాలి

**పేద మధ్యతరగతి ప్రజలకు అండగా నిలబడే ఎంసిపిఐ (యు) అభ్యర్థులను ఆదరించాలి**

**నర్సంపేట జనవరి 18 (ప్రజా జ్యోతి )**:నర్సంపేట పట్టణ సమస్యలపై అవగాహన పరిష్కరించాలని పట్టుదల చిత్తశుద్ధి కలిగిన అభ్యర్థులను ఆదరించాలని ఈ క్రమంలో ఎంసిపిఐ(యు) బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు.

నర్సంపేట పట్టణ పరిధిలోని 4,17, 19, 20 వార్డుల ఎం సి పి ఐ (యు) ముఖ్య కార్యకర్తల సమావేశం కామ్రేడ్ బండారి మల్లేష్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ జనాభాపరంగా నర్సంపేట మున్సిపాలిటీగా అవతరించిన అందుకు తగిన విధంగా మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందుతున్నాయని పట్టణ ప్రజలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని నిలువ నీడ లేక ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుని దశాబ్దాల తరబడి నివాసం ఉంటున్న పట్టించుకునే నాథుడే లేడని ప్రభుత్వ పథకాలు అధికార పార్టీ కార్యకర్తలకే అందుతున్నాయి తప్ప అర్హులకు చెందడం లేదని ఇలాంటి పరిస్థితుల్లో పట్టణ ప్రజా సమస్యలపై అవగాహన పరిష్కరించాలని చిత్తశుద్ధి కలిగిన అభ్యర్థులను మున్సిపాలిటీ ఎన్నికల్లో కౌన్సిలర్ గా ఎన్నుకోవాలని ఈ క్రమంలో ఎం సి పి ఐ యు పట్టణ సమస్యలపై నిరంతరం పోరాడుతూ పరిష్కారానికి ప్రయత్నిస్తుందని ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఎం సి పి ఐ (యు) అభ్యర్థులను ఆదరించి గెలిపించాలని కార్యకర్తలు అందుకు అనుగుణంగా కృషి చేయాలని కోరారు.ఈ సమావేశంలో పార్టీ డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి పట్టణ నాయకులు మోటం సురేష్ గడ్డం స్వరూప రామగిరి యాదగిరి ఈర్ల రాజు గడ్డం పవన్ కళ్యాణ్,బంగారు సందీప్, చామంతుల రాములు, మేడిద ప్రమీల కుక్కల పద్మ రాజు రమేష్ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



# మేడారం చేరుకున్న సిఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క

**- జాతర ఏర్పాట్లను పరిశీలించిన సీఎం- మేడారంలో క్యాబినెట్ మీటింగ్ ప్రారంభం**






**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయ పునరుద్ధరణ(ప్రారంభోత్సవం)సందర్భంగా రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ తదితరులు ఆదివారం సాయంత్రం మేడారం చేరుకున్నారు. వారికి రాష్ట్ర మంత్రులు ఉత్తం కుమార్ రెడ్డి,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,దనసరి సీతక్క, అడ్లూరి లక్ష్మణ్,విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య,ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి,దొంతి మాధవ రెడ్డిడాక్టర్ మురళి నాయక్,యశస్విని రెడ్డి, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి,స్టేట్ ఫైనాన్స్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,ఆయిల్ ఫెడ్ కమిషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి,ములుగు జిల్లా కలెక్టర్ దివాకర,జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్, ఐటిడిఏ పిఓ చిత్రామిశ్రా తదితరులు స్వాగతం పలికారు. ముందుగా మేడారం పోలీస్ కమాండ్ కంట్రోల్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం
మేడారం పోలీస్ కమాండ్ కంట్రోల్ లో సీసీ కెమెరాల అనుసంధానం,డ్రోన్ కెమెరాల పనితీరును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పర్యవేక్షించారు.మేడారం మహాజాతర భద్రతా ఏర్పాట్ల వివరాలను సిఎం రేవంత్ రెడ్డి అధికారులను అడిగి తెలుసుకున్నారు.సీసీ కెమెరాలు,ఏఐ టెక్నాలజీ పని తీరును సిఎం రేవంత్ రెడ్డికి పోలీస్ ఉన్నతాధికారులు వివరించారు.అనంతరం మంత్రులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బస్సులో మేడారం జంపన్న వాగు సర్కిల్ వరకు వెళ్ళి మహా జాతర ఏర్పాట్లను పరిశీలించారు.అనంతరం మేడారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం ప్రారంభమైంది.చరిత్రలో మొట్టమొదటిసారిగా హైదరాబాద్ బయట కేబినెట్ సమావేశం జరిగింది.మేడారం మహాజాతర సందర్భంగా సమ్మక్క-సారలమ్మల సన్నిధిలో కేబినెట్ సమావేశం జరగడం మేడారం మహా జాతర ప్రాంగణం చరిత్ర సృష్టించింది.




# 60 ఏళ్లుగా సాగు చేస్తున్నాం పట్టాలిచ్చి ఆదుకోండి

**-నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి బుచ్చిరెడ్డిపల్లె గ్రామస్తుల వినతి**

**-గ్రామాభివృద్ధికి సహకరించాలని విన్నపం**



**నల్లబెల్లి, జనవరి 18( ప్రజా జ్యోతి):**
అరవై ఏళ్లుగా ఆ భూములే మాకు జీవనాధారం తరతరాలుగా సాగు చేసుకుంటున్నా ఇప్పటికీ మాకు హక్కు పత్రాలు లేవు దయచేసి మాకు పట్టాలు మంజూరు చేసి ఆదుకోండి అని బుచ్చిరెడ్డిపల్లె గ్రామస్తులు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని వేడుకున్నారు. ఆదివారం మండలంలోని బుచ్చిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన పలువురు నాయకులు, గ్రామస్తులు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు.?కాంగ్రెస్ నాయకులు భూక్య బహు సింగ్, గుగులోతు తారాసింగ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు ఎమ్మెల్యేను కలిసి తండాలో నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలోని ప్రతి గల్లీలో సీసీ రోడ్లు నిర్మించాలని, దీర్ఘకాలంగా వేధిస్తున్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు.బంజారా మహిళ గ్రామైక్య సంఘం, అంగన్‌వాడీ కేంద్రాలకు శాశ్వత భవనాలు నిర్మించేలా నిధులు మంజూరు చేయాలి.అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడంతో పాటు, గత ప్రభుత్వంలో నిలిచిపోయిన గృహ నిర్మాణ నిధులను వెంటనే విడుదల చేయాలి.పోచమ్మ గుడికి స్లాబ్, కాంపౌండ్ వాల్ నిర్మించి, బతుకమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి.నడవలేని స్థితిలో ఉన్న వికలాంగులకు చార్జింగ్ ట్రై సైకిళ్లు పంపిణీ చేయాలన్నారు.గ్రామస్తుల వినతులపై ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సానుకూలంగా స్పందించారు. గ్రామాభివృద్ధికి తన వంతు పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో నెలకొన్న ప్రజా సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని, బుచ్చిరెడ్డిపల్లె సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బాదాబత్తు బాలాజీ, భూక్య బిక్షం, హుస్సేన్, ప్రేమ్‌సింగ్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# అమావాస్య సందర్భంగా కాలభైరవ పూజలు




**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 18 (ప్రజాజ్యోతి) :**
జనగాం జిల్లా కేంద్రం సాయి నగర్‌లోని కాలభైరవ దేవస్థానంలో అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించగా, స్వామివారికి కూష్మాండ ద్వీప దర్శనం అత్యంత వైభవంగా జరిగింది. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని స్వామివారి సేవలో పాల్గొన్నారు. కూష్మాండ ద్వీప దర్శనం అనంతరం స్వామివారి ఆశీర్వాదంతో సొంట్రెడ్డి మల్లారెడ్డి దంపతులు ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమంలో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు భక్తులందరూ అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమం సాయి నగర్ కాలనీవాసుల ఐక్యతను, భక్తి భావాన్ని చాటిందని భక్తులు అభిప్రాయపడ్డారు. అమావాస్య పర్వదినం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళలాడింది. కాలభైరవ స్వామివారి కృపతో తమ కుటుంబాల్లో శాంతి, సుఖసంతోషాలు నిలవాలని భక్తులు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, యువకులు, మహిళలు సమిష్టిగా పాల్గొని అన్నప్రసాద కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బ్యాండ్ కళాకారుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**ఖానాపూర్/జనవరి 18(ప్రజా జ్యోతి) :**
ఖానాపూర్ మండల కేంద్రంలో తెలంగాణ బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఖానాపురం ఎస్సై రఘుపతి, ఖానాపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ దాసరి రమేష్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎస్ఐ రఘుపతి, సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ.. శుభ, ఆశుభ కార్యాలలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలందించే బ్యాండ్ కళాకారులకు ఏ సమస్య వచ్చినా పరిష్కరిస్తామని అన్నారు. ఈ సందర్భంలో ఖానాపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచిగా నూతనంగా ఎన్నికైన దాసరి రమేష్ ను తెలంగాణ బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం తరపున సన్మానించారు. కార్యక్రమంలో తెలంగాణ బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండి చాంద్ పాషా,రాష్ట్ర కమిటీ సభ్యులు మడిపెద్ది వెంకన్న, ఖానాపురం మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు గారు, ఉప సర్పంచ్ ఉప్పు రాజు, వార్డు మెంబర్ గుండ్రపల్లి విజయ్,వరంగల్ జిల్లా బ్యాండ్ కళాకారుల సంఘం ప్రధాన కార్యదర్శి పోడేటి రాజు (ట్రైలర్), జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు, ఖానాపురం మండల అధ్యక్షుడు గాదరి మల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి జను జంపయ్య, బ్యాండ్ మాస్టర్లు ఎండి యాకూబ్, మాసాని సంపత్, కాసర్ల గట్టుమల్లు, జెర్రిపోతుల అజయ్, గుగ్గిళ్ళ రాజు, కంది గట్ల వినోద్ , పాల్గొన్నారు.



# మల్లికార్జున స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

### కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం



**వర్ధన్నపేట, జనవరి 18, ప్రజా జ్యోతి:** మల్లికార్జున స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని మల్లికార్జున స్వామి వారిని వేడుకున్నట్లు కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం తెలిపారు. ఆదివారం ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి వారిని కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వేద పండితుల ఆశీర్వాదాలు తీసుకొని స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం ఈగ మల్లేశం కు శాలువా కప్పి సన్మానం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# యువత క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

### గణపురం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్

### క్రికెట్ క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానం



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 18 :** యువత క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ అన్నారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఘనపురం మండల కేంద్రంలో నిర్వహించిన క్రికెట్ క్రీడల్లో గెలుపొందిన జట్లకు సర్పంచ్ దంపతులు బహుమతులు ప్రధానం చేశారు. క్రికెట్ టోర్నమెంట్ విజేతగా నిలిచిన గణపురం 11 జట్టు కి ట్రోఫీ ని సర్పంచ్ రాధిక శ్రీనివాస్ అందజేయగా రన్నర్ గా నిలిచిన రాయల్ రైజర్స్ కి ట్రోఫీ ని ఉపసర్పంచ్ ఒరుగంటి కృష్ణ గౌడ్ అందజేశారు. అనంతరం నగదు బహుమతులు గణపురం 11 జట్టు కు 5016 (పెరుమాండ్ల కుమారస్వామి గౌడ్ జ్ఞాపకర్థం రాయల్ రైజర్స్ జట్టు కి రూ.2016 లను సూర్యదేవర ప్రకాశం గుప్తా జ్ఞాపకర్థం అందజేశారు స్పెషల్ ప్రైజ్ రూ. 2016 లను గోరంట్ల పూర్ణచందర్ అందజేశారు. ఈ కార్యక్రమం లో క్రీడాకారులు సాయి వర్ధన్, హఫీజ్, ఇమ్రాన్, అఖిల్, సురేందర్, వాజిత్, రాకేష్, వహీద్, తరుణ్, ముజ్జు, కార్తీక్, వెంకటేష్, సోన్ను, పాషా సాజిత్, రోహన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హలో ఉద్యమ కళాకారుడా - చలో ఇందిరా పార్క్ ధర్నా చౌక్ హైదరాబాద్

### ఉద్యమ కళాకారుల సంఘం జనగామ జిల్లా కార్యదర్శి : నక్క లింగన్న యాదవ్



**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 18 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ సాంస్కృతిక సారధిలో ఉద్యోగాల సాధనకై (ఈ నెల 20న) రేపు ఇందిరా పార్కు ధర్నా చౌక్ హైదరాబాదులో తలపెట్టిన తెలంగాణ ఉద్యమ కళాకారుల పోరు దీక్షను విజయవంతం చేయాలని ఉద్యమ కళాకారుల సంఘం జనగామ జిల్లా కార్యదర్శి నక్క లింగన్న పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాష్ట్ర సాధన కోసం తమ ఆటపాటల ద్వారా ప్రజలను చైతన్యపరిచి తెలంగాణ సాధించుకున్నామని, అయినప్పటికీ ఉద్యమ కళాకారులకు ఎలాంటి ఉపాధి లేకుండా నిరాశ్రయులుగా, దీనస్థితిలో బతుకుతున్నారని, ఈ ప్రజా ప్రభుత్వంలో సాంస్కృతిక సారధిలో 1000 ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతూ ఈనెల 20వ తేదీన తలపెట్టిన పోరు దీక్షను విజయవంతం చేయాలని, జనగామ జిల్లాలోని ఉద్యమ కళాకారులందరూ మరియు 33 జిల్లాల కళాకారులందరూ ఈ పోరు దీక్షలో పాల్గొనాలని నక్క లింగన్న యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జవాజి ప్రవీణ్, జిల్లా అధ్యక్షుడు గుగ్గిల ఎల్లన్న , జిల్లా గౌరవ అధ్యక్షుడు అందె సోమన్న, ప్రచార కార్యదర్శి మాచర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ వరల్డ్ సభ్యులు జహంగీర్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

### కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి

**రాయపర్తి జనవరి 18 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుడు మాజీ వార్డు సభ్యుడు ఎండి జహంగీర్ గత కొద్దిరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ ఆదివారం మరణించగా, వారి మృతదేహాన్ని ఎంజీఎం హాస్పటల్ మార్చురీ వద్ద సందర్శించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి. మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి వెంట.. మండల ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ 30వ వర్ధంతి నివాళులర్పించిన

### టిడిపి మండల అధ్యక్షులు



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 18:** గణపురం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 30వ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం గణపురం మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి మండల అధ్యక్షులు ఆర్ పి గణేష్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కటుకూరి రాధిక శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఒరుగంటి కృష్ణ, మాజీ ఎంపిటిసి వద్దకొండ నారాయణ, మండల అధికార ప్రతినిధి మామిళ్ల మల్లికార్జున్, సోషల్ మీడియా ఇంచార్జ్ ప్రదీప్ ముదిరాజ్ తంగళ్లపల్లి లింగయ్య ముప్పిడి శంకర్, తక్కళ్లపల్లి దేవేందర్ రావు, సల్వాది సదయ్య, బొల్ల శ్రీకాంత్ ముదిరాజ్, బొడిగె శివ, మచ్చిక రక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిప్రపత్తులతో మద్ది మేడారం జాతర 20 నుంచి వేడుకలు షురూ

**నల్లబెల్లి, జనవరి 18( ప్రజా జ్యోతి ):** అమ్మల దీవెనల వెలుగులో నల్లబెల్లి మండలం నాగరాజుపల్లె గ్రామ శివారులోని మద్ది మేడారం జాతర ముస్తాబవుతోంది. ఈ నెల 20వ తేదీ మంగళవారం 'మండమెలిగే' కార్యక్రమంతో ఈ ఆధ్యాత్మిక ఉత్సవం వైభవంగా ప్రారంభం కానుంది. ఈ మేరకు ఆలయ పూజారి దురిశెట్టి నాగరాజు ఆదివారం జాతర వివరాలను వెల్లడించారు.?గ్రామీణ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ జాతరలో వారం రోజుల పాటు భక్తి పారవశ్యం వెల్లివిరియనుంది.

జనవరి 20 (మంగళవారం): మండమెలిగే పండుగ. ఆలయంలోని దేవతామూర్తులకు శాంతి పూజలు నిర్వహించి, పసుపు.కుంకుమ, చీరసారె సమర్పణతో జాతరకు అంకురార్పణ చేస్తారు. జనవరి 28 (బుధవారం) తెల్లవారుజామున 4 గంటలకు వనమును కార్యక్రమం ఉంటుంది. సాయంత్రం గాంధీనగర్ నుంచి సారలమ్మ, పగిడిద్దరాజులను మేళతాళాల మధ్య గద్దెలపైకి చేరుస్తారు. జనవరి 29 (గురువారం) జాతరలో అత్యంత కీలక ఘట్టం. మేడపెల్లి ఆవల జండాగట్టు నుంచి సమ్మక్క అమ్మవారిని భక్తుల జయజయధ్వానాల మధ్య గద్దెపైకి ప్రతిష్ఠిస్తారు. జనవరి 30 (శుక్రవారం) భక్తులు తమ మొక్కులు చెల్లించుకునే ప్రధాన దినం. భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవార్లకు నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించుకోనున్నారు. జనవరి 31 (శనివారం) సాయంత్రం 5 గంటలకు దేవతామూర్తుల వన ప్రవేశం తో జాతర ముగుస్తుంది. వేలాదిగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. తాగునీరు, విద్యుత్, వైద్య శిబిరాలు, పార్కింగ్ సౌకర్యాలు కల్పించారు. తోపులాటలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. అమ్మవార్ల ఆశీస్సులతో అందరికీ శుభం కలగాలని కోరుకుంటున్నాం. భక్తులు క్రమశిక్షణతో, ప్రశాంత వాతావరణంలో దర్శనం చేసుకోవాలి అని పూజారి నాగరాజు విజ్ఞప్తి చేశారు.



# హైదరాబాద్ కేబినెట్ సమావేశం మేడారం

**జాతరలో చరిత్ర లో మొదటిసారిగా**



**ఏటూర్ నాగారం జనవరి 18 ప్రజా జ్యోతి:** మేడారం సమ్మక్క సారలమ్మ ఆలయ పునరుద్ధరణ (ప్రారంభోత్సవం) సందర్భంగా మేడారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఖమ్మం నుండి బయలుదేరి ప్రత్యేకమైన హెలికాప్టర్ ద్వారా మేడారం చేరుకున్నారు. ముందుగా హెలికాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే నిర్వహించారు.మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ,లకు రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి సీతక్క, అడ్లూరి లక్ష్మణ్, లు విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, దొంతి మాధవ రెడ్డి, డాక్టర్ మురళి నాయక్, యశస్విని రెడ్డి, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, స్టేట్ ఫైనాన్స్, ఆయిల్ ఫెడ్ కమిషన్ ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య, జంగా రాఘవరెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటిడిఏ పి.ఓ. చిత్రా మిశ్రా, లు స్వాగతం పలికారు.మంత్రులతో కలిసి బస్సులో మేడారం జంపన్న వాగు సర్కిల్ వరకు జాతర ఏర్పాట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. అక్కడ నుంచి మేడారం పోలీస్ కమాండ్ కంట్రోల్ లో సీసీ కెమెరాల అనుసంధానం, డ్రోన్ కెమెరాల పనితీరు పర్యవేక్షించి



.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు.మేడారం మహా జాతర భద్రతా ఏర్పాట్ల వివరాలు తెలుసుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి సీసీ కెమెరాలు, ఏ × టెక్నాలజీ పనితీరును ముఖ్యమంత్రికి పోలీస్ ఉన్నతాధికారులు వివరించారు.మేడారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం. నిర్వహించారు.చరిత్రలో మొట్టమొదటిసారిగా హైదరాబాద్ బయట కేబినెట్ సమావేశం మేడారం మహాజాతర సందర్భంగా సమ్మక్క-సారలక్కల సన్నిధిలో కేబినెట్ సమావేశం. నిర్వహించడం జరిగింది. చరిత్ర లో మేడారం జాతర నిలిచిపోనుంది.మేడారం జాతర గద్దల వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. మంత్రులు ఆదివాసి సంస్కృతి కార్యక్రమంలు కళాకారుల నృత్యాలు పాటలు పాడుతూ భక్తులను ఆకట్టుకుంటున్నయి. వేదికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తిలకించారు.

# శ్రీ ఆలేటి ఎల్లమ్మ తల్లికి కోలాట బృందం పోతురాజు లతో బోనాల సమర్పణ

**పాలకుర్తి జనవరి19/ ప్రజా జ్యోతి/.** మండలంలోని బొమ్మెర గ్రామ శ్రీ ఆలేటి ఎల్లమ్మ తల్లి కి తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ రాష్ట్ర జానపద కళా కారుల సంఘం జిల్లా ఆధ్వ ర్యంలో సాంస్కృతిక కార్యక్ర మాలు ఆదివారం నిర్వ హించడం జరిగింది.రవీంద్ర భారతి సంచాలకులు ఏనుగు నరసింహారెడ్డి సహకారంతో ఒగ్గు డోల్లు బృందం తో బోనా లు కోలాటం పోతురాజుల తో శ్రీ ఆలేటి ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం తో జిల్లా అధ్యక్షులు ఊర సంపత్, జిల్లా నాయకులు కాసర్ల రమేష్, కానుకుంట్ల అనిత, మండల నాయకులు సోమసత్యం కొడకండ్ల మండల నాయకులు ఊరమచ్చగిరి, ఊర కొమరమ్మ,



ఊర అంజయ్య, ఊర మల్లేష్,ఊర శివ గణేష్, తుర్పాటి సాయి, పస్తం నాగేష్, ఊర శివ, ఊర దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ వార్షికోత్సవ పోస్టర్ ఆవిష్కరణ




**పాలకుర్తి జనవరి 19 / ప్రజా జ్యోతి / .** మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వార్షికోత్సవ పోస్టర్ ను ఆదివారం ఆవిష్కరించడం జరిగింది. లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి ఆధ్వర్యంలో ఐదు సంవత్సరాల సేవా కార్యక్రమా ల వేడుకగా గ్రీన్ హీరోస్ సేవ కార్యక్రమంలో ఈ వార్షికోత్సవ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని లైన్స్ క్లబ్ అధ్యక్షులు చారగుండ్ల ప్రసాద్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడు తూఅడ్వాన్స్డ్ లైఫ్ ఫౌండేషన్ గత ఐదు ఏళ్లుగా సేవ, బాధ్యత, మానవత్వం తో సమాజంలో ఆహారం వృథా కాకుండా అవసరంలో ఉన్న వారికి చేరేలా సేవా కార్యక్రమాలతో ప్రపంచానికి ఆహారం అందించే రైతులను అసలైన గ్రీన్ హీరోస్ గా సేవా కార్యక్రమం, ఐదు సంవత్సరాల్లో ఒక ఉద్యమం గా మారి ఇప్పటి వరకు 25,000కు పైగా భోజనాలను అవసరమైన వారికి అందించడం జరిగింద న్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి కార్యదర్శి దేవసాని కృపాకర్, కోశాధికారి పబ్బా సంతోష్, నాగునూరి రవీందర్, చిదురాల మహేందర్, గజ్జి సంతోష్, నార్లపురం రాజు ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు



**వాజేడు, జనవరి 18, (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వాజేడు మండలంలోని పేరూరు గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, టీడిపి వ్యవస్థాపకుడు దివంగత నందమూరి తారక రామారావు(ఎన్టీఆర్) 30వ వర్ధంతి వేడుకలను టీడిపి పార్టీ మండల అధ్యక్షుడు గుడివాడ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పేరూరు, ధర్మవరం గ్రామాల టీడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు హాజరై ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ఎన్టీఆర్ ప్రజాజీవితంలో చేసిన సేవలు, రాజకీయాల్లో తీసుకువచ్చిన సంస్కరణలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా గుడివాడ సత్యనారాయణ మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానేత ఎన్టీఆర్ అని, పేదలు, మహిళలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన తీసుకువచ్చిన సంక్షేమ పథకాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని, రెండు రూపాయలకు కిలో బియ్యం, సామాజిక భద్రతా పింఛన్లు, పక్కా ఇళ్ల నిర్మాణం, రైతులకు విద్యుత్, మండల వ్యవస్థ ద్వారా స్థానిక స్వపరిపాలన, ఆడబిడ్డలకు ఆస్తిలో హక్కు, సాగు--తాగునీటి ప్రాజెక్టులు వంటి అనితరసాధ్యమైన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో చరిత్ర గతిని మార్చిన మహనీయుడని, రాజకీయాలను సేవగా మలిచిన నాయకుడని, ఎన్టీఆర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడిపి పార్టీ మండల ప్రచార కార్యదర్శి బచ్చు శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకుడు ఆంజనేయులు, తుమ్మ నాగేశ్వరరావు, ఎట్టి దేవానందం, చంద్రావు, సంతోష్, జగన్, ధనమ్మ, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు

**బైరి యాకాంతంను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

**రాయపర్తి జనవరి 18 ప్రజా జ్యోతి:**వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలోఆదివారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు బైరి యకాంతం ఇటీవల అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని పరామర్శించిన రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమంలో వారి వెంట మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన


**-మాజీ ఎమ్మెల్యే గండ్ర**

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 18:** గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంతల పాపిరెడ్డి మృతి చెందగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదివారం వారి కుటుంబ సభ్యులు జైపాల్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, సమ్మిరెడ్డి లను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో వారి వెంట కుటుంబ సభ్యులు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఏదెల్లి మల్లారెడ్డి, నాయకులు కంచరకుంట్ల రవీందర్ రెడ్డి, మొగిలి శ్రీనివాస్, మార్క వేణు, ఒద్దుల లక్ష్మారెడ్డి, గొర్రె సాంబరెడ్డి, ఒద్దుల శ్రీకాంత్ రెడ్డి, ఒద్దుల సమ్మిరెడ్డి, రెడ్డి గణపతిరెడ్డి, తదితరులున్నారు.



## గ్రామ రెవెన్యూ సంక్షేమ సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు, విశ్రాంత రెవెన్యూ అధికారి పెండ్యాల విజయ రామారావును కలిసిన సంఘ నాయకులు

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 18 (ప్రజాజ్యోతి) :** గ్రామ రెవెన్యూ వ్యవస్థ నిర్మాణంలో కీలకపాత్ర వహించిన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, విశ్రాంత గ్రామ రెవెన్యూ అధికారి పెండ్యాల విజయ రామారావు ను వారి నివాసంలో తెలంగాణ గ్రామ పాలన అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గరికె ఉపేందర్ రావు, జిల్లా అధ్యక్షుడు జగ్గం కృష్ణ ఆధ్వర్యంలో సంఘ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సంఘ నిర్మాణము చరిత్ర భవిష్యత్తులో చేపట్టవలసిన చర్యల నిమిత్తం చర్చించి, సూచనలు స్వీకరించి మర్యాదపూర్వకంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా విజయ రామారావు మాట్లాడుతూ సుదీర్ఘమైన చరిత్ర కలిగిన గ్రామ రెవెన్యూ వ్యవస్థ ప్రభుత్వ పరిపాలనలో కీలక భూమిక పోషిస్తుందని అందువలన బాధ్యతలకు కట్టబడుతూ విధుల పట్ల పునరంకితమై రావలసిన హక్కుల కోసం నిరంతరం ప్రభుత్వాలతో స్నేహపూర్వక వైఖరిని కొనసాగిస్తూ హక్కులను సాధించుకోవాలని సూచన చేయడం జరిగింది. ఈ



కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాన్సింగ్, సింగపురం సువార్త, మోటం కమలాకర్, జిల్లా బాధ్యులు ఎలిశాల రాము, యాదేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇ.వి. శ్రీనివాస్ రావు పుట్టినరోజు సందర్భంగా రక్తదానం



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జనవరి 18, (ప్రజా జ్యోతి):** రెడ్ క్రాస్ రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు 57వ పుట్టినరోజు సందర్భంగా హనుమకొండ సుబేదారిలోని రెడ్ క్రాస్ సొసైటీ కాన్ఫరెన్స్ హాల్లో ఆదివారం రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్ రామ్ రెడ్డి, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, రెడ్ క్రాస్ చైర్మన్ పి. విజయచందర్ రెడ్డి హాజరై ఇ.వి. శ్రీనివాస్ రావును సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలలో ఇ.వి. శ్రీనివాస్ రావు రాష్ట్రవ్యాప్తంగా విశేష సేవలు అందిస్తున్నారని ప్రశంసించారు. ఇ.వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ శుభసందర్భాల్లో రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, సేవా సంస్థల నాయకులు, పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.



## బిజేపీ మునిసిపల్ ఎన్నికల ఇంచార్జిగా ఎర్రం మహేష్



**వేములవాడ, జనవరి, 18: ప్రజాజ్యోతిః** వేములవాడ అర్బన్ మండలం అనుపురం గ్రామంకు చెందిన ఎర్రం. మహేష్ మునిసిపల్ ఎన్నికలు సందర్భంగా హుజురా బాద్ మునిసిపల్ బిజేపీ ఎన్నికల ఇంచార్జి గా రాష్ట్ర బీజేపీ అధిష్టానం నియమించారు ఎర్రం మహేష్ సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో అంచెలఅంచెలు గా ఏదిగారు. మొదట వేములవాడ ఎమ్మెల్యేచెన్నమనేని. రాజేశ్వర్రావు శిష్యుడుగా ఆయనకు కుడి భుజంగా వెందిలారు. తరువాత చెన్నమనేని. రమేశ్బాబుతోడుగా టీడీపీపార్టీలోఅనేకపదవులుచేపట్టాడు . తెలంగాణ ఉద్యమం లో వేములవాడ నుండి ప్రముఖ పాత్రపోషించాడు. వేములవాడ ఎమ్మెల్యేతోపోసాగక బీజేపీ లో చేరిరాష్ట్రకార్యవర్గసభ్యులుగా కొనసాగుతున్నారు. రాజకీయఅనుభవం, మంచి వాగ్దాటిచూసిబీజేపీరాష్ట్రనాయకత్వంనమ్మకంతోబరువైనబాధ్యత ఇచ్చారు.

## క్రీడలతో క్రీడాకారుల మధ్య స్నేహ సంబంధాలు మెరుగు

### మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాసరెడ్డి

**చొప్పదండి, జనవరి 18 (ప్రజా జ్యోతి):** క్రీడల వల్ల ఓటమి, గెలుపులతో సంబంధం లేకుండా క్రీడాకారుల మధ్య స్నేహ సంబంధాలు మెరుగవుతాయని చొప్పదండి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని కాట్నపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన ఉమ్మడి జిల్లా వాలీబాల్ పోటీలను గ్రామ సర్పంచి గన్ను శ్రీనివాస్ రెడ్డి గారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు శారీరకంగా దృఢంగా ఉంచడంతో పాటు మానసిక ఆనందాన్ని కలిగిస్తాయన్నారు. పోటీలో పాల్గొన్న అన్ని జట్లకు శుభాకాంక్షలు తెలిపి, నిర్వాహకులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కోనేరుపల్లె, సాంబయ్యపల్లె సర్పంచులు కాసు వేణుగోపాల్ రాజు, మాచర్ల రమాదేవి జగన్, కాట్నపల్లి ఉప సర్పంచ్ గన్ను నరేందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ చుప్ప శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి గాజంగి రాములు, కట్టెకోల లక్ష్మణ్, రామగిరి శ్రీనివాస్, గన్ను నర్సింహారెడ్డి, పాల్గొన్నారు.

## ఈవీ శ్రీనివాస్‌కు జన్మదిన శుభాకాంక్షలు



**హనుమకొండ జిల్లా ప్రతినిధి జనవరి 18, (ప్రజా జ్యోతి):** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర పాలక మండలి సభ్యులు, పీసీసీ జనరల్ సెక్రెటరీ ఈవీ శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ మాట్లాడుతూ ప్రజాసేవలో ఈవీ శ్రీనివాస్ విశేషమైన కృషి చేశారని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన చేసిన సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిల్లా రమణ రెడ్డి, జీడబ్ల్యూఎంసీ కార్పొరేటర్ రాంప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సృజన్, న్యాయవాది అజయ్ కుమార్, మునిగంటి విష్ణువర్ధన్ , తాయిలాల రమణ చారి తదితరులు పాల్గొన్నారు.

## 14వ వార్డులో బిఆర్ఎస్ సమావేశం



**పరకాల,జనవరి 18, (ప్రజా జ్యోతి):** పరకాల పట్టణ అభివృద్ధి ప్రదాత నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు 14వ వార్డు ఇంచార్జి ముఖ్య అతిథులు జాకీర్ అలీ, మరియు స్థానిక వార్డు అధ్యక్షులు బండి వెంకటేష్ ల అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకుల,కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది..ఈ కార్యక్రమంలో ఇంచార్జి జాకీర్ అలీ మాట్లాడుతూ పార్టీ అధిష్టాన నిర్ణయనికి కట్టుబడి త్వరలో జరగబోయే కౌన్సిలర్ ఎలక్షన్లో ఏ అభ్యర్థి నిలబెట్టిన నాయకులు, కార్యకర్తలు, అందరం కలిసికట్టుగా పనిచేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు పాడి భగవాన్ రెడ్డి, ఒగ్లాపూర్ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, కొత్తగట్టు మాజీ సర్పంచ్ నరేష్, పట్టణ అధికార ప్రతినిధి ఎండి మక్సుద్ అలీ, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి బియాబానీ, ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి నాగరాజు, రైతు కమిటీ నాయకులు దగ్గు రాజేశ్వరరావు, ఎండి ఉమర్, ఖలీం, మంజుర్, శివుడు, మహిళా కమిటీ నాయకురాళ్లు గందే అనిత,ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి వాణి, తదితరులు పాల్గొన్నారు.

